**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 19.04.2018.**

## 'ధర్మపోరాట దీక్ష' సందర్భంగా బందోబస్తు వచ్చు సిబ్బందికి నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు సూచనలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ ది.20.04.2018న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తలపెట్టనున్న ధర్మ పోరాట దీక్ష సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి స్వీయ పర్యవేక్షణలో విజయవాడ నగర పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ధర్మ పోరాట దీక్ష పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు ది.19.04.18న బందర్‌రోడ్డులోని సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సమావేశంలో విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐపిఎస్ మరియు లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్‌లు బందోబస్తులో పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ధర్మ పోరాట దీక్ష సందర్భంగా ఇందిరా గాంధీ మునిసిఫల్ స్టేడియం చుట్టూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు, ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా బందోబస్తు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ధర్మ పోరాట దీక్షకు వచ్చినప్పటి నుండి తిరుగు ప్రయాణమయ్యే వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, బందోబస్తు విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని, ముఖ్యంగా ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని విధులు నిర్వహించు ప్రతి పోలీసు సిబ్బంది ప్రజలతో స్నేహంగా ఉండాలని వారికి సహకరించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ మీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ ఏ.డి.సి.పిలు, ట్రాఫిక్ ఏసిపిలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

--xx--